RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

సోమవారం 05 మే 2025

quicktodaynews.com



## విద్యార్థులను అభినందించిన కలెక్టర్





**ముత్తారం మే4,క్విక్ టుడే న్యూస్:**

ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చూపిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష అభినందించారు. శనివారం కార్యాలయంలో విద్యార్థులను అభినందించి శాలువాతో సన్మానించారు. కలెక్టర్ మాటా ్లడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నా నన్నారు. నిరంతర నైపు ణ్యం, వ్యక్తిత్వ వికాసంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం ఇంటర్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన ముత్తారం మండల అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మధాసి.గీతాంజలి 423/440 రగావపూర్ బాలికల గురుకుల కళాశాల (12మంది) విద్యార్థులను) కలశాల ప్రిన్సిపాల్ అస్మబేగం,ను కలెక్టర్ సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తొరూర్ పట్టణంలో 'ఆరోమా ది కేఫ్'ను ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి




**తొ్రూర్, మే 4,క్విక్ టుడే న్యూస్:**

జాతీయ రహదారి పక్కన తోరూర్ పట్టణంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించబడిన "ఆరోమా ది కేఫ్"ను పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి. ఆదివారం రోజు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు రిబ్బన్ కట్ చేసి కేఫ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాంతీయ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆరోమా ది కేఫ్ వంటి ఆధునిక కేఫ్‌లు గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వినోదానికి, విశ్రాంతికి ఒక మంచి వేదికగా నిలుస్తాయి అన్నారు. చిన్న స్థాయి పరిశ్రమలు, వ్యాపారాలు ఎదగాలంటే ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు సామాజిక భాగస్వామ్యంతో ముందుకు సాగాలని తెలిపారు. కేఫ్ యాజమాన్యాన్ని అభినందించిన వారు, ఇలాంటి ఆధునికతను గ్రామీణ స్థాయిలో తీసుకురావడం అభినందనీయమైన విషయం. యువతకి స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. మరిన్ని ఇలాంటి వ్యాపారాలు ప్రారంభమై, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, పట్టణ, మండల, అధ్యక్షులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, కేఫ్ యాజమాన్యం, యువత, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేఫ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఆకర్షణీయమైన ఆఫర్లు, ప్రత్యేక డిశ్‌లను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల కార్యాలయం సందర్శన

**జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆహ్వానం.**

**సందర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.**



**హుజురాబాద్ మే 04,క్విక్ టుడే న్యూస్:**

జమ్మికుంట పట్టణానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ పట్టణంలోని వివాహ వేడుకకి హాజరయ్యా రు. అనంతరం యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆహ్వానం మేరకు వారి యువజన కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ శాలువాతో సత్కరించి స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమారస్వామి, యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు చిన్నాలశ్రీకాంత్, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు వొల్లాల రవి, యేబూషిఅజయ్, నాయకులు పచ్చిమట్ల భాను, వెంకటేష్, ఎండీ.జావిద్, సల్మాన్, చిరంజీవి, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా బొడ్రాయి(నాభిశీల)

# పోచమ్మ విగ్రహాల పున:ప్రతిష్ఠ

**బోనాలతో జనసంద్రమైన అచ్చంపేట భక్తి శ్రద్ధలతో వైభవంగా కన్నుల పండుగగా గ్రామ దేవతల విగ్రహాలప్రతిష్ఠ**

**ఎమ్మెల్యే ,వంశీకృష్ణ దంపతులు,**

**మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్,**

**బిజెపి ఎంపీ మాజీ అభ్యర్థి పోతు గంటి భరత్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజ క వర్గ కేంద్రం లో గత మూడు రోజుల నుండిఅంబదేవాలయంలో యజ్ఞ యాగాల క్రతువులు చేసి పోచమ్మ, బొడ్రాయి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ పూజలు నేడు ప్రతిష్ఠ**



**అచ్చంపేట,మే04,(క్విక్ టు డే న్యూస్ )**

,నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో శ్రీశ్రీశ్రీ మహాత్రిపురసుందరి స్వరూపమైన గ్రామ బొడ్రాయి (నాభిశీల)పున:ప్రతిష్ట పూజల సందర్భంగా కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ,దంపతులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ బిజెపి మాజీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి .భరత్ ప్రసాద్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అచ్చంపేటపట్టణంలో గతంలో ఎప్పుడూ లేనంత మంది ప్రజలు, భక్తులు ,మహిళలు ఈ కార్యక్రమంలో హాజరు కావడం విశేషం పూర్వం ఎప్పుడో జరిగిన ఈబొడ్రాయినాభిషిల ను కాలక్రమేనా రోడ్డు క్రిందకి వెళ్లి కృంగి పొయి న బొడ్రాయి ని తిరిగి ప్రత్యేక స్థానంలో పున ప్రతిష్టించడం ఆపద సమయాల్లో గ్రామ దేవతల (కానరాని) అదృశ్య శక్తులు గ్రామ ప్రజలను కాపాడుతాయని ప్రజలు, భక్తులం దరిప్రగాఢ నమ్మకం ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి ప్రజలు అచ్చంపేట ఆడబిడ్డలు వేరే ప్రాంతాలలోసెటిలైన అచ్చంపేట ప్రజలు భారీగా తరలి వచ్చారు. బొడ్రాయి పోచమ్మ నూతన విగ్రహ నిర్మాణ కమిటీ గార్లపాటిశ్రీనివాసులు భక్తులకు ఎలాంటిఅసౌకర్యాలు కలగకుండా భారీ అన్నప్రసాద కేంద్రాలు భగం తుని కార్యక్రమాలను కూర్చొనివీక్షించడానికి నీడ వచ్చే టెంట్లు, దర్శనంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండాఉండేలాచూసుకున్నారు. ఆదివారంఉదయం పది గంటల పది నిమిషాలకుబొడ్రాయి పోచమ్మ విగ్రహాలపునప్రతిష్ట కార్యక్రమంవంశీకృష్ణ దంపతులు, గార్లపాటిశ్రీనివాసులు,వేదపండితులు మూలమల్ల వెంకట శాస్త్రి, ఉదయ్ శాస్త్రిల బృందం తో కమిటీ వాలంటీర్ల చేతులమీదుగా యంత్ర, మంత్ర, తంత్ర , ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్టించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు తీసుకొని పోచమ్మ వారికిసమర్పించారు. విగ్రహ ప్రతిష్ట అనంతరంఅచ్చంపేట పట్టణ ప్రజలు తమ ఇంట్లో ఎంతో భక్తిశ్రద్ధలతోబోనాలు తయారు చేసి పోచమ్మ బొడ్రాయి లకు బోనాలతో కుంభం పోసి తమ మొక్కులుతీర్చుకున్నారు. గ్రామంలో ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాల అలంకరణ అందర్నీ ఆకట్టుకుంది అలాగే యజ్ఞ మండపము పోచమ్మ నూతన ఆలయం బొడ్రాయి వేదిక ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి. అచ్చంపేట రోడ్లు మొత్తం ట్రాఫిక్ జామ్ లతో కిలో మీటర్ల మేరకుజన సంద్రంతోకిటకిటలాడాయి. అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ సిఐ రవీందర్ ఎస్సై రమేష్ ల ఆధ్వర్యం లో పట్టణంలో ట్రాఫిక్ జామ్,ఎలాంటి అసౌకర్యాల కు గురి కాకుండా శాంతిభద్రతలను కాపాడుతూ భారీగా పట్టణం మొత్తం బందోబస్తు ఏర్పాటు చేశారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి అచ్చంపేట పట్టణం లోని అన్ని కుల సంఘాల నుండి భారీగా విరాళాలు అందాయనిపోచమ్మ బొడ్రాయి పునర్నిర్మాణ కమిటీ తరపున వారిక








ధన్యవాదాలుతెలియజేస్తున్నానని శ్రీనివాసులు అన్నారు.ఈ కార్యక్రమంలో గార్లపాటిశ్రీని వాసులు, రఘురాం, గౌరీ శంకర్, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, ఆకుల వెంకటేష్, భ్రమరాంబ టెంపుల్ అధ్యక్షుడు పోకల శ్రీధర్, కే వెంకటేష్, మాధవరావు, ఎం బాలాజీ, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# హై టెన్షన్ విద్యుత్ వైర్ల కింద అక్రమ నిర్మాణం

**అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది నిర్మాణాన్ని ఆపమని కార్యదర్శి నోటీస్ ఇచ్చిన ఆపని వైనం**

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (క్విక్ టుడే న్యూస్):**



అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన మేజర్ పంచాయతీ హై టెన్షన్ విద్యుత్ టవర్ లైన్ క్రిందనే ఐరన్ గడ్డర్లతో మినీ స్టేడియం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు కొందరు. మండలంలో గల గొర్లి వాని పాలెం పంచాయతీలో ఈ అక్రమ నిర్మాణానికి అనుమతులు లేకపోయినా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. గొర్లివానిపాలెం పంచాయతీ వి‌ఎంఆర్డీఏ పరిధిలో ఉండడంతో అక్కడి నుండే ఈ మినీ స్టేడియం నిర్మాణానికి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. అయితే నిర్మాణదారుడు గ్రామపంచాయతీకి నామమాత్రపు దరఖాస్తు చేసి అనంతరం అక్రమ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడు. గోర్లివానిపాలెం పంచాయతీ సర్వే నెంబర్ 263/7 లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణానికి పాల్పడుతూ ఉండటంతో పంచాయతీ కార్యదర్శి ఇప్పటికే రెండు నోటీసులు జారీ చేయగా వాటిపై కూడా పట్టించుకోకుండా రాజకీయ కారణాలు చూపిస్తూ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ స్టేడియం నిర్మాణానికి రెవెన్యూ నుండి కనీసం వ్యవసాయ భూమి నుండి వాణిజ్య అవసరాల కొరకు భూమార్పిడి కూడా జరగలేదు (ల్యాండ్ కన్వర్షన్) అనుమతులు లేకుండా భారీ విద్యుత్ లైన్ల కింద అక్రమంగా నిర్మిస్తున్న మినీ స్టేడియం నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో వెంటనే తొలగించకపోతే భవిష్యత్తులో భారీ ముప్పు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు అంటున్నారు .పంచాయతీ అధికారులు మాత్రం తాము నోటీసులు ఇచ్చాము . ఈ అక్రమ నిర్మాణం పై వి‌ఎంఆర్డీఏ అధికారుల దృష్టికి కూడా తీసుకు వెళ్ళాము అయినప్పటికీ అక్రమ కట్టడాన్ని నిర్మానుదారులు నిలుపుదల చేయడం లేదని అంటున్నారు. వి ఎం ఆర్ డి ఏ పరిధిలో అనుమతులు లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ కట్టడం నిర్మాణం జరుగుతోందని అంటూ పంచాయతీ అధికారులు ఆ శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వారు కూడా తమకు పట్టనట్లు వ్యవహరించడం వెనుక రాజకీయ కారణాలపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వి‌ఎంఆర్డీఏ అధికారులు మేల్కొని అక్రమ కట్టడాన్ని పూర్తిగా తొలగించకపోతే భారీ విద్యుత్ లైన్లు క్రింద ఐరన్ గడ్డర్లతో రేకులతో స్టేడియం నిర్మాణం జరగడంతో భవిష్యత్తులో భారీ ప్రమాదానికి వారే బాధ్యులయ్యే అవకాశం ఉంది. నిబంధనలు ఒప్పుకోమని తెలిసి భారీ విద్యుత్తు లైను కింద అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయకపోతే భవిష్యత్తులో మరిన్ని ఆక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు ఈ ప్రాంతంలో ప్రజలు సిద్ధపడుతున్నారు. ఇప్పటికైనా వి‌ఎంఆర్డీఏ, పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు కూడా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి భవిష్యత్తులో అక్కడ ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు..